క్లుప్తంగా

12న వైఎస్సార్‌సీపీ రోడ్ షో

రంపచోడవరం: రంపచోడవరం మండలంలో ఈ నెల 12న వైఎస్సార్‌సీపీ రోడ్ షో నిర్వహిస్తున్నట్టు మండల పార్టీ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్‌లు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని బి.వెలమటకోటలో సోమవారం ఉదయం 10.30 గంటకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఐ.పోలవరం, బందపల్లి, వాడపల్లి, బోలగొండ మీదుగా రోడ్‌షో సాగుతుందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోగులకు మెరుగైన సేవలు



డాక్టర్ చంద్రశేఖర్‌రావు

చింతపల్లిరూరల్: చింతపల్లి ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాడేరు ఆస్పత్రిలో డెంటల్ వైద్యులుగా విధులు నిర్వహించేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు మేరుగైన వైద్య సేవలందించడంలో తన వంతు ప్రత్యేక కృషి చేస్తారన్నారు.

క్యారెట్ కాదు.. ఎర్రముల్లంగి

- సంతల్లో భారీగా అమ్మకాలు



ముంచంగిపుట్టు వారపు సంతలో విక్రయిస్తున్న ఎర్ర ముల్లంగి

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో వారపు సంతలో శనివారం ఎర్రముల్లంగి దర్శనమిచ్చింది. అందరూ క్యారెట్ ఇంత పెద్దగా ఉన్నాయని కొనుగోలుదారులు అనుకున్నారు. తర్వాత తెలుసుకొని ఆశ్చర్యమయ్యారు. తెల్లగా ఉండే ముల్లంగి ఎర్రగా ఉండడంపై అందరూ ఎర్రముల్లంగి చూసి ఫొటోలు సైతం తీశారు. అందరూ ఎగబడి కొనడంతో హాట్ కేకుల అమ్మకాలు జరిగాయి. మండలంలోని వనుగుమ్మ పంచాయతీ పనస గ్రామానికి చెందిన గిరిజన రైతు బుద్దు ఒడిశా నుంచి తెచ్చి ముల్లంగి విత్తనాలు వేశారు. ఎప్పుడు తెల్లముల్లంగి పండేదని, కాని ఈ దఫా ఎర్రగా ముల్లంగి పంట వచ్చినట్టు రైతు బుద్దు చెప్పాడు.

చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్త అవసరం



చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్న లంగుపర్తి వైద్యాధికారి మంజుభార్గవి

అనంతగిరి: మండలంలోని లుంగుపర్తి అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం ఆల్బెండజోల్ మాత్రలను వేసినట్టు వైద్యాధికారి మంజుభార్గవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతుఊ పిల్లలు ఆరోగ్యం ఉండేందుకు నులిపురుగు నివారణలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలన్నారు. అలాగే పిల్లలపట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎంపీహెచ్‌ఈవో సంజీవ్‌రావు, సుధలత, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

మూడు కిలోల గంజాయి పట్టివేత



పోలీసుల అదుపులో గంజాయి నిందితుడు

డుంబ్రిగుడ: మండలంలోని జైపూర్ జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీల్లో మూడు కిలోల గంజాయి పట్టుకున్నట్టు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఒడిశా నుంచి అరకు వైపు బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని తనిఖీ చేయగా, మూడు కిలోల గంజాయి బయటపడిందన్నారు. గంజాయి తరలిస్తున్న షేక్ రహీమ్‌ను అదుపులోకి తీసుకుని, గంజాయి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



ఆనందమని పింఛన్

మండలం	: ఎటపాక
పంచాయతీలు	: 21
గ్రామాలు	: 100
గ్రామ సచివాలయాలు	: 14
పింఛన్‌దారులు	: 6260
దివ్యాంగులు	: 453
వితంతువులు	: 1,893
వృద్ధులు	: 3,678
అభయహస్తం	: 116
ఫిషర్‌మెన్స్	: 6
డప్పు కళాకారులు	: 8
సికెల్‌సెల్ ఎనీమియా బాధితులు	: 17
వంటరి మహిళలు	: 67
ఇతరులు	: 22
మొత్తం పింఛన్ నగదు	: రూ.1,87,21,000



ప్రభుత్వం ద్వారా మంజూరైన కొత్త పింఛన్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

- నాడు పడిగాపులు.. నేడు సంతోషాల వెల్లువ
- చెంతకే ప్రభుత్వ సేవలు
- తలుపు తట్టి పింఛన్ అందిస్తున్న గ్రామ వలంటీర్లు
- ఆనందం వ్యక్తం చేస్తున్న పేదలు

ఎటపాక: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు అనుగుణంగా పింఛన్ సొమ్మును పెంచిన నేపథ్యంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అవ్వా తాతల ఆనందాలకు హద్దులేదు...పేదల చెంతకే పాలన చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తమ ఇంటి పెద్దకొడుకుగా భావిస్తున్నామంటున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ పొందాలంటే నాడు పడ్డ కష్టాలు తలుచుకుని హడలిపోతున్నారు. నేడు తెల్లవారక ముందే గ్రామ వలంటీర్లు ఇంటి తలపు తట్టి పింఛన్లు అందజేస్తుండడంతో పేదల మోముల్లో ఆనందం వెల్లివిరిస్తోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గంటలు.....రోజులు తరబడి పడిగాపులు కాసిన క్షణాలు... నెట్ సిగ్నల్ లేదని వెనుదిరిగి ఆటో చార్జీలు పెట్టుకుని ఊసూరుమని ఇంటికి చేరిన క్షణాలు తలుచుకుని వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. సర్టిఫికెట్లు, ఇతర పనులకు మండల కేంద్రాలకు వెళ్లే కష్టాలు తప్పాయి. కొత్త పింఛన్ మంజూరు కావాలంటే ఎవరో ఒకరు మరణిస్తేనే కొత్త పింఛన్ మరొకరికి ఇచ్చే పరిస్థితి నాటి టీడీపీ ప్రభుత్వానిది.. నేడు ఆ దుస్థితి లేదు... జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సంక్షేమ పథకాలు గ్రామ సచివాలయాల ద్వారా నేరుగా అందుతున్నాయి. అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి పింఛన్ మంజూరు చేసి నేరుగా ఇంటి వద్దకే గ్రామ వలంటీర్ల ద్వారా పింఛన్ సొమ్ము అందించే పరిస్థితి నేడు జగనన్న పాలనలో జరుగుతుంది.

నాడు అలా.. నేడు ఇలా

నాడు టీడీపీ ప్రభుత్వ పాలనలో 2019లో మండలంలో 3887 మందికి మాత్రమే వివిధ రకాల పింఛన్లు ఇచ్చేవారు.అవి కూడా జన్మభూమి కమిటీల అజమాయిషిలో ఉండేవి. కొత్త పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీ కరుణించడంతో పాటు కొంత సొమ్ము చెల్లించినా మంజూరవుతుందో లేదో తెలియని పరిస్థితి.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదవాడే అర్హుతగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ప్రభుత్వం పెంచిన పింఛన్ సొమ్ము రూ.3వేలను ప్రతి లబ్ధిదారుడికి అందజేస్తోంది. గిరిజనులకు 50 సంవత్సరాల వయస్సు దాటితే పింఛన్ ఇస్తుండటంతో ఆదివాసీల్లో ఆనందాలు వెల్లువెత్తుతున్నాయి. మధ్య దళారులు లేరు, అవినీతి రహితపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని తమ ఇంటి బిడ్డగా పేదలు చూసుకుంటున్నారు.



నాడు.. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న వృద్ధులు, వితంతువులు



నేడు.. ఇంటికి వచ్చి పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్

పేదలను ఆదుకుంటున్న నేత జగనన్న



ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల బాధలు తెలిసిన నాయకుడు మా జగనన్న . 50సంవత్సరాలకే మాకు వృద్ధాప్య పింఛన్ అందిస్తూ మా ఇంటి కష్టాలు తీర్చుతున్నారు. గతంలో పింఛన్ కోసం వృద్ధులు, దివ్యాంగులు చాలా అవస్థలు పడేవారు. అర్హత ఉన్నా పింఛన్ మంజూరయ్యేది కాదు. నేడు జగన్ పాలనలో అర్హులందరికీ పింఛన్ మంజూరవుతంది. మళ్లీ ఆయనే మా ముఖ్యమంత్రి.

– తెల్లం రాజు, నల్లకుంట

జగనన్నకు రుణపడి ఉంటాం



ప్రతీ నెల మొదటిరోజే తెల్లవారకముందే గ్రామ వలంటీరు ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తున్నాడు. జగనన్న పుణ్యమా అని పంచాయతీ ఆఫీసుకు వెళ్లి పడిగాపులు కాసే కష్టాలు తప్పాయి. ఒకటో తేదీన ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్న గ్రామ వలంటీర్లు సేవలు హర్షణీయం. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

–పెనుబల్లి సుభద్ర, కన్నాయిగూడెం

అర్హులందరికీ పింఛన్లు



అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశానుసారం కొత్తగా పింఛన్లు మంజూరైన వారికి కూడా ఒకటో తేదీన పింఛన్ సొమ్మును ఇస్తున్నాం. గ్రామ వలంటీర్ల ద్వారా ఒకటో తేదీ తెల్లవారుజామునే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేస్తున్నాం. పార్టీలకీతతంగా, పారదర్శకంగా పింఛన్ల పంపిణీ సక్రమంగా జరుగుతుంది.

– గోను ప్రశాంత్, సచివాలయాల మండల కన్వీనర్

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

రాజవొమ్మంగి: ఇంటర్మీడియెట్ సెకండ్ ఇయర్ ప్రాక్టికల్స్ ఆదివారం నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్నట్టు స్థానిక గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సలోమి తెలిపారు. బైపీసీ, ఎంపీసీ గ్రూపులకు చెందిన విద్యార్థులు ఉదయం 9 నుంచి 12 గంటలు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఈ పరీక్షలకు హాజరుకావాలన్నారు. తమ కళాశాలకు చెంది 76 మందికి గాను 74 మంది ఈ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరవుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 57 మంది బైపీసీ, 20 మంది ఎంపీసీ, ఒకేషనల్ కోర్సుకు చెందిన 26 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరుకానున్నట్టు ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. స్థానిక టెన్‌ప్లస్ మహిళా కళాశాలకు చెందిన 24 మంది బైపీసీ విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు హాజరవుతున్నట్లు ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ తెలిపారు.

బోరు పనులు ప్రారంభం



సున్నపుకోటలో బోరువెల్ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ భాగ్యవతి

ముంచంగిపుట్టు: మండలంలోని జర్రెల పంచాయతీ కంగుపీధి, సున్నపుకోట గ్రామంలో శనివారం జల్‌జీవన్ మిషన్ ద్వారా రూ.15లక్షలతో తాగునీటి బోరువెల్ పనులను సర్పంచ్ భాగ్యవతి, నేతలు ప్రారంభించారు సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో ట్యాంకు ఏర్పాటు చేసి పైపులైన్ ద్వారా నీటి సరఫరా చేయనున్నట్టు తెలిపారు. జగనన్న ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందుతుందన్నారు. గతంలో నీటి కష్టాలు ఎదుర్కొనే గ్రామాల్లో నేడు తాగునీటి సమస్యలు పరిష్కామవుతున్నాయన్నారు. నేత సురేష్, గ్రామస్తులు మన్మథరావు, మత్స్యరాజు, నర్సింగ్, భీమేశ్వరరావు, రాధాకృష్ణ, వలంటీర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి క్రికెట్ పోటీలు

ముంచంగిపుట్టు: మండలంలోని పాతసుజనకోట గ్రామంలో వెలసిన గంగమ్మతల్లి మహోత్సవాలు పురస్కరించుకొని ఈనెల 15 నుంచి మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు సమరెడ్డి శంకర్‌రావు, టోర్నీ నిర్వాహకులు శ్యామ్, సందీప్, మనోజ్‌లు తెలిపారు.ఆసక్తిగల జట్లు 14వ తేదీలోగా తమ పేర్లను ఎంట్రీ ఫీజు రూ.1200 చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రైజ్ మనీ అందించడం జరుగుతుందని తెలిపారు. మరింత సమాచారం కోసం 9490958302, 6300961210 నంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



జై జగన్ అంటూ పిలుపునిస్తున్న నాయకులు

చింతపల్లి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా, సమన్వయంతో పనిచేయాలని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలో కొత్తపాలెం పంచాయతీ సూదిమెట్టలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మన్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి గిరిజనుడికి గుర్తు చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను తిప్పి కొట్టాలన్నారు. మండల కన్వీనర్ గణబాబు, గొందిపాకల ఎంపీటీసీ సభ్యుడు తాంబేలు మోహన్‌రావు, సర్పంచ్ లోతా పండయ్య, నాయకులు బెన్నిబాబు, బొజ్జన్న దొర, చిరంజీవి పడాల్, వంతల రాజారావు, బెన్నిస్వామి, కొర్ర బాలరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే గ్రంథాలయాలకు పునరుజ్జీవం

- పెదబయలు, జి.మాడుగులలో శాఖా గ్రంథాలయాలు ప్రారంభం
- ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొండా రాజీవ్ గాంధీ



జి.మాడుగుల లైబ్రరీలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజీవ్‌గాంధీ



పెదబయలులో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ రాజీవ్‌గాంధీ తదితరులు

పెదబయలు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాతే పునర్జీవం వచ్చిందని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొండా రాజీవ్ గాంధీ అన్నారు. పెదబయలు మండల కేంద్రంలో రూ.20.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రంథాలయాలు శిథిలావస్థ భవనాల్లో ఉండేవని, పాలకుల నిర్లక్ష్యంతో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాఠకులు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో కోట్లాది రూపాయలతో అధునాతన సదుపాయాలతో నూతన గ్రంథాలయాల భవనాలు అందుబాటులో వచ్చాయన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండగారాలని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. పుస్తకాల నిల్వ, కొత్త పుస్తకాలు కోసం బుక్స్ ఆర్ డిమాండ్ రిజిష్టర్‌లో నమోదు చేసుకుంటే పుస్తకాలను పాఠకులకు తెప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.దశలవారీగా మరింతా అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకటరావు, ఈఈ ఎ.రమేష్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జునరావు, నాయకులు సూరయ్య, సూర్యనారాయణ. గ్రంథాలయ శాఖాధికారి శ్రీనివాసరావు, ఇతర మండలాల గ్రంథాలయాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయ నూతన భవనాన్ని శనివారం గ్రంథాలయ సంస్థ ఉమ్మడి విశాఖ జిల్లా ఛైర్మన్ కొండా రాజీవ్ గాంధీ ప్రారంభించారు. అనంతరం భవనంలో జ్యోతి ప్రజ్వలన చేసి గదులను పరిశీలించారు. జి.మాడుగులలో శాఖా గ్రంథాలయ నూతన భవనానికి రూ.22.30లక్షలు ప్రభుత్వ నిధులు వ్యయం చేసిందన్నారు. గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమేష్, పాడేరు, శాఖా గ్రంథాలయ అధికారులు సత్యవతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

హుకుంపేట: మండలంలోని గిరిజన గ్రామలభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొర్ర నాగరాజు అన్నారు. మండలంలోని తీగలవలస పంచాయతీ కరకపుట్టు, దుగ్గం గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామలభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. నాయకులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్యలింగం, నేతలు

డుంబ్రిగుడ: గిరిజనుల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం చెప్పారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ జాకరవలస గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను జగనన్న ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఏజెన్సీలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని, మరింతగా చేస్తోందని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏజెన్సీలో ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవని, ఈ విషయం గిరిజనులందరికీ తెలుసునన్నారు. గిరిజనులను మోసం చేస్తున్న చంద్రబాబు మాటలను ఎవరూ నమ్మని పరిస్థితి ఉందని, రానున్న ఎన్నికల్లో టీడీపీకి గిరిజనులు బుద్ధి చెబుతారన్నారు. ఉన్నారన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసేందుకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో 20 మంది గ్రామస్తులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి సమన్వయకర్త రేగం మత్స్యలింగం పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు, లలిత, సర్పంచ్‌లు వెంకటరావు, నాగేశ్వరరావు, సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు కూడా పాపారావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు గణపతి, జగ్గునాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొద్దు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీపట్నాయక్, మార్కెటింగ్ ఛైర్మన్ రాజారమేష్, డైరెక్టర్ బిబి సొర్రు, కన్వీనర్లు సుమన్, నరేష్, నాయకులు సింహాచలం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

12న సామాజిక తనిఖీ ప్రజావేదిక

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ఈనెల 12న సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఏపీవో తెలిపారు. మండలంలో 23 పంచాయతీల్లో 2022 సంవత్సరం నుంచి 2023 వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై గత నెల రోజులుగా గ్రామాల్లో సోషల్ ఆడిట్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గుర్తించిన వాటిపై ఈనెల 12న స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయం 10గంటలకు 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందన్నారు. కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీ మాధవి, కలెక్టర్, ఐటీడీఏ పీవో, డ్వామా పీడీలతో పాటు ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపాధి వేతనదారులు పాల్గొవాలని ఏపీవో సంగంనాయుడు కోరారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



సాడేకు గ్రామంలో గిరిజనులతో మాట్లాడుతున్న సీఐ రమేష్

జి.మాడుగుల: గిరిజన ప్రజలు, యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సీఐ రమేష్ తెలిపారు. మండలంలో కొత్తపల్లి, సాడేకు గ్రామాల్లో శనివారం ఆయన సందర్శించారు. గ్రామాల్లో ప్రజలు ఎందుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, సారా వంటి అంసాఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలనిసూచించారు. గ్రామాల్లోని సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయాల్లో అల్లర్లు, గొడవలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు

పెదబయలు: మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు రాపిడ్ డయాగ్నస్టిక్స్ సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించనున్నట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యశ్రీ అన్నారు. మండలంలో తురకలవలస గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 438 మంది విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు చేశామన్నారు. మండలంలో ఇప్పటివరకు 9 పాఠశాలల్లో విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు చేశామన్నారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లకు రిజిస్ట్రేషన్లు



సిగ్నల్ సమస్య వల్ల దుమగుడ్డి గుట్ట వద్ద ఇళ్ల రిజిస్ట్రేషన్లు చేస్తున్న గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు

అరకులోయ రూరల్: సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇబ్బందులు పడుతు మాదల పంచాయతీ పరిధిలో గల గ్రామ సచివాలయ పంచాయ తీ కార్యదర్శి కిరణ్, వీఆర్వో కృపకర్రావులు సెల్ సిగ్నల్ అందుతున్న అటవీ ప్రాంతంలో లబ్ధిదారులకు రిజిస్టేషన్ ప్రక్రియ శనివారం చేపట్టారు. సర్వర్ పనిచేస్తే రిజిస్టేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతాయన్నారు. మాదల, నందివలస గ్రామా ల జగనన్న హౌసింగ్ లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలను వేగవంతంగా చేయించుకోవాలని వారు కోరారు.